మాంజిరాగము - 20 - వ మేళకర్త జన్యము - చాపుతాళము

ప. బ్రోవడవమ్మ తామసమేలే
దేవి తాళలేనే బిరాన ॥బ్రో

అ. నీ వనాదరణ జేసితే యంబ
నిర్వహింప వశమా కామాక్షి ॥బ్రో

చ॥ దీనరక్షకి నీవేయని
దివ్యమైన నీ నామమే
ధ్యానము వేతే మంత్ర జప
తపము లెరుగనే బిరాన ॥బ్రో

చ॥ జాలమేల వినోదమా శివ
శంకరీ నీ సమానమా
శూలిని నీవే భక్త పరి
పాలిని గదా బిరాన ॥బ్రో

చ॥ శ్యామకృష్ణ సోదరి శుక
శ్యామల త్రిపురసుందరి
ఈ మహిలో నీ సమాన దైవ
మెందుగాననే కామాక్షి ॥బ్రో